ప్రచురణార్థమైన

భారత దేశపు సర్వోన్నత న్యాయస్థానము

క్రిమినల్ అప్పీలేట్ జ్యూరిస్ డిక్షన్

సివిల్ అప్పీలు నెంబర్లు 2918-2921/2019

(యస్.ఎల్.పి.(సి) నెంబర్లు 35578-35581/2015

తణుకు తాలూకా గ్రామ అధికారుల సంఘం అప్పీలుదారులు

మరియు

తణుకు పురపాలక సంస్థమరియు ఇతరులు ప్రతివాదులు

**తీర్పు**

**అభే మనోహర సాప్రే జడ్జి;**

1. అనుమతి ఇవ్వబడినది

2. తేదీ 01.05.2015 నాడు , తెలంగాణ మరియు ఆంధ్రరాష్ట్ర ఉన్నత న్యాయస్థాన o, హైదరాబాద్ వారి , సెకండ్ అప్పీలు నెంబర్లు.396 మరియు 414/2014 మరియు సి.ఆర్.పి. నెంబర్.2069/2014 మరియు 2073/2014 అప్పీలుదారులు ఇట్టి కేసులను కొట్టి వేస్తూ ఇచ్చిన తుది తీర్పు మరియు ఉత్తర్వులను, సవాలు చేస్తూ ఇట్టి అప్పీలు వేయబడినది.

3. ఈ అప్పిళ్ళను పరిష్కరించుటకు ఈ క్రింద విధంగా కొన్ని విషయాలను చెప్పవలసిన అవసరం ఉన్నది.

4. వాజ్య భూమి సంబంధించి ప్రతివాదులపై అప్పీలుదారుడు వేసిన సివిల్ వాజ్యంలో అప్పీలుదారుడు – ఫిర్యాదిదారుడు , ప్రతివాదులు ఎదిరి ప్రతివాదులు , ఈ దానిపై ఈ సివిల్ అప్పీళ్ళు వచ్చినవి.

5. వాజ్య భూమి సంబంధించి ,అప్పీలు దారుడు ప్రతివాదులపై రెండు సివిల్ అప్పీళ్ళు వేయుట జరిగినది. ఒకటి శాశ్వత ఇంజన్షన్ కొరకు (ఒ.ఎస్.నె o.384/1986), మరియొకటి బకాయి ఉన్న కిరాయి వసూలు కొరకు (ఒ.ఎస్.నె o.226/1987). ఈ రెండు సివిల్ అప్పీళ్ళు తణుకు , ప్రధమ అదనపు జిల్లా మున్సిఫ్ కోర్టులో వేయబడినవి.

6.14-08-1996 నాడు తీర్పు/డిక్రీ ద్వారా అదనపు జిల్లా మున్సిఫ్ రెండు వాజ్యాలలో డిక్రీ ఇవ్వటం జరిగింది.

7. ప్రతివాది సంఖ్య.1 (ప్రతివాది సంఖ్య.1) ని ఖాళీ చేయవల్సినదని కూడా వాది , అద్దె నియంత్రణాధికారి (ప్రధాన జిల్లా మున్సిఫ్) తణుకు , కోర్టులో , వాజ్యము సంఖ్య.5/1987 ద్వారా , కోరుట జరిగినది. 20.01.1997 ఉత్తర్వుల ద్వారా అద్దె నియంత్రణాధికారి ఉత్తర్వులు మరియు డిక్రీని వాదికి అనుకూలంగా , ప్రతివాది సంఖ్య -1 ని , వాజ్య- భూమిని వాదికి స్వాధీన పర్చవల్సినదని, ఆజ్ఞాపించుట జరిగినది.

8. ఆర్.సి.సి.సంఖ్య 5/1987 నందలి అద్దె నియంత్రణాధికారి (ప్రధాన జిల్లా మున్సిఫ్) తణుకు , కోర్టులో ప్రతివాది సంఖ్య-1 , జమ చేసిన రూ.42 ,400/- చెక్కు విడుదల కోరుతూ దరఖాస్తు వేసినారు. తేదీ 14.05.1997 నాడు అట్టి దరఖాస్తును అద్దె నియంత్రణాధికారి కొట్టివేయుట జరిగినది.

9. అట్టి ఉత్తర్వుల వలన అన్యాయం జరిగిందని భావించిన వాది , సీనియర్ సివిల్ జడ్జ్ , తణుకు , సమక్షంలో సి.ఎమ్.ఎ.సంఖ్య 13/1997 వేయుట జరిగినది. తేదీ 20.01.1997 నాడు అద్దె నియంత్రణాధికారి (ప్రధాన జిల్లా మున్సిఫ్) ఉత్తర్వులు వలన అన్యాయం జరిగిందని తలచిన ప్రతివాది సంఖ్య-1 సీనియర్ సివిల్ జడ్జి తణుకు , సమక్షంలో సి.ఎమ్.ఎ.సంఖ్య 8/1997 వేయుట జరిగినది.

10. తణుకు సీనియర్ సివిల్ జడ్జి గారు రెండు వాజ్యాలను స్వీకరించినారు. తేదీ 21-01-2004 నాటి ఉత్తర్వుల ద్వారా , సీనియర్ సివిల్ జడ్జి గారు , సంఖ్య -1 ప్రతివాది యొక్క దరఖాస్తు వారికి అనుకూలముగాను, మరియు తేదీ 20-01-1997 నాటి అద్దె నియంత్రణాధికారి (ప్రధాన జిల్లా మున్సిఫ్) ఉత్తర్వులను రద్దు చేస్తూ , వారి యొక్క ధరఖాస్తు కొట్టివేస్తూ తద్వారా తేదీ 14.05.1997 నాటి ఉత్తర్వులు నిర్ధారణ చేయుట జరిగినది.

11. తేదీ.14.08.1996 నాటి అదనపు జిల్లా మున్సిఫ్ ఉత్తర్వుల వలన అన్యాయానికి గురియైన ప్రతివాది సంఖ్య-1 సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అప్పీల్ సూట్ సంఖ్యలు 69 మరియు 70/1996 వేయుట జరిగినది. తేదీ 21-01-2004 సీనియర్ సివిల్ జడ్జి గారు తేదీ 14-08-1996 నాడు అదనపు జిల్లా మునిస్ఫ్ గారిచ్చిన ఉత్తర్వులను త్రోసిపుచ్చుట ద్వారా , పైన చెప్పిన అప్పీలు సూట్లను అనుకూలముగా తీర్పు చెప్పుట జరిగినది.

12. తేదీ 21.01.2014 నాటి రెండు మొదటి అప్పీలేట్ కోర్టు యొక్క తీర్పుల వల్ల అప్పీలు దారుడు (వాది) అన్యాయానికి గురై రెండు సెకండ్ అప్పీళ్ళు ఎస్.ఏ. సంఖ్యలు 396 మరియు 414/2004 , మరియు సి.ఆర్.పి.నెం. .2069 మరియు 2073/2004 ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానంలో వేయుట జరిగినది.

13. ఈ క్రింది మూడు అతి ముఖ్య న్యాయపరమైన ప్రశ్నలపై , ఇట్టి సెకండ్ అప్పిళ్లను ,ఉన్నత న్యాయస్థానం స్వీకరించుట జరిగినది.

అ. ఎటువంటి ఆధారాలు లేకుండానే , క్రింది అప్పిలేట్ కోర్టు , వాది యొక్క సంఘం పని చేయుట, లేదని నిర్ణయించుట సరియైన దేనా?

ఆ. ఒక గుర్తింపు పొందిన సంఘానికి , క్రయ పత్రం ద్వారా ప్రాప్తించిన స్థిరాస్థి, ఎట్టి దాన క్రయ పాత్రలు లేకుండగానే, నిరూపిత కిరాయి దారునికి చెందునా?

ఇ. భారతదేశపు (ఎవిడెన్స్ ఎక్టు) సాక్ష్యధారాలు చట్టం , విభాగం 116 , లోని నిభంధనలకు వ్యతిరేకంగా, కేవలం కిరాయి నిమిత్తం ప్రవేశ పెట్టబడిన కిరాయి దారుడు , తాను కిరాయి దారుడుగా అంగీకరిస్తూనే అదే స్టిరాస్తి పై యజమాన్యత కొరవచ్చునా?

14. ఉన్నత న్యాయస్థానం ,తన ఉత్తర్వుల ద్వారా ఇట్టి అప్పిళ్లను రెవిజన్ పిటిషన్ లను కొట్టివేయగా, వాది ప్రత్యేక అనుమతి ద్వారా , సర్వోన్నత న్యాయస్థానంలో వద్దకు ఈ అప్పిళ్లను వేయుట జరిగినది.

15. అందువలన , ఈ అప్పిళ్ళ లోని క్లుప్తమైనా వివాదం ఏ మనగ , వాదికి చెందిన సెకండ్ అప్పిళ్లను, ఉన్నత న్యాయస్థానం కొట్టి వేయుట న్యాయబద్దమేన!

16. కక్షిదారుల యొక్క న్యాయకోవిదుల వాదన విన్న మీదట , కేసుకు సంబంధించిన దస్రాలను పరిశీలించిన తరువాత , ఉన్నత న్యాయస్థానం వారు ఉత్తర్వులను కొట్టి వేస్తూ , ఈ అప్పీళ్లలో అనుకూలంగా తీర్పు ఇచ్చుటకు మేము మొగ్గు చూపుతూ సెకండ్ అప్పిళ్లను మరియు రెవిజన్ పిటిషన్లు, ఈ క్రింది చెప్పబడినట్లుగా, యోగ్యత ఆధారంగా, మరలా పరిష్కరించుట కొరకు ఉన్నత న్యాయస్థానంకు పంపుటకు మా ఉత్తర్వులు జారీ చేయబడును.

17. ఉన్నత న్యాయస్థానానికి ఈ కేసులు తిరిగి పంపవల్సిన కారణం ఎందువలన కలిగిందంటే , వివాదాస్పద తీర్పును పరిశీలించిన మీదట, మాకు తెల్సింది ఏ మంటే, ఉన్నత న్యాయస్థానం వారు

పై లేవనెత్తిన ముఖ్య న్యాయపరమైన ప్రశ్నల పరంగా సెకండ్ అప్పీళ్లను స్వీకరించి , ఈ లేవనెత్తిన మూడు ప్రశ్నకు సమాధానం ఇస్తూ అప్పీళ్లను కొట్టి వేయడం జరిగింది.

18.మా దృష్టిలో ,ఉన్నత న్యాయస్థానం, సెకండ్ అప్పీళ్లను, సివిల్ ప్రొసీజర్ కోడ్ 1908, విభాగం 100(4) కు లోబడి , గుర్తించిన ప్రశ్నలకు మాత్రమే , కేవలం పరిష్కరించవల్సిన విషయం గమనించుటలో విఫలమైనది.

కానీ. ఒక వేళ , కేసు జరుగుతున్న సమయంలో , సెకండ్ అప్పీలులో , ఏదైనా వేరొక బలీయమైన, న్యాయపరమైన ప్రశ్న ఉన్నదని , న్యాయస్థానం తెలిస్తే వారి పరిధిలోనే , సరియైన కారణం చూపిస్తూ మాత్రమే అటువంటి ప్రశ్న లేవనెత్తగలరు. అదే సమయంలో , వాదనలు జరుగునప్పుడు, కూర్చిన న్యాయపరమైన ప్రశ్నలు , అవి అప్పీలుకు సంబంధించిన ప్రశ్నలు కాజాలవని, వాదించుటకు ప్రతివాది కూడా అర్హత కలిగి ఉన్నారు (స్మృతి విభాగం 100 (5) మరియు నిబంధనలు).

19. సెకండ్ అప్పీలు స్వీకరించునప్పుడు కూర్చబడని న్యాయ పరమైన ప్రశ్న(లు) గాని లేదా , స్మృతి విభాగం 100 (5) నిబంధనలకు లోబడిన , శాసన బద్ధమైన , సూచింపబడిన పద్ధతిని పాటించుటను దృవపరచుకొనక , కూర్చినటువంటి న్యాయ పరమైన ప్రశ్న(లు)కు గాని , సమాధానం ఇస్తూ, ఉన్నత న్యాయస్థానం, పరిష్కరించుట, న్యాయపరంగా నిలువజాలదు.

20. పైన ఉదహరించినట్లుగా , ఉన్నత న్యాయస్థానం , తను కూర్చిన మూడు న్యాయపరమైన ప్రశ్నలకు, వాటి క్రమంలో, వాటి యొక్క విశిష్టతకు సంబంధించి ఏ ఒక్క ప్రశ్నకు , ఏ విధంగానూ సమాధానం ఇవ్వలేదు. కానీ తను వేయని ఏన్యాయపరమైన ప్రశ్నపై సెకండ్ అప్పీళ్లను కొట్టి వేసిందో అది వాజ్యం సమర్ధనీయతకు చెందిన , అది కూర్చబడిన మూడు ప్రశ్నలకు భాగమైన కాదు, లేదా స్మృతి , విభాగం 100(5) కు లోబడిన నిబంధన సహాయం తీసుకొని కూర్చిన ప్రశ్న కూడా కాదు.

21. ఉన్నత న్యాయస్థానం వారు కేసు విశిష్టత గురించి రికార్డు చేసిన పరిశీలనలు న్యాయపరమైనవని, సరియైన వేనని అందువలన వాటిని చెదర గొట్టరాదని , ప్రతివాదుల వకీలు తన వాదనల ద్వారా నమ్మకముగా ప్రయత్నం చేసినారు.

పైన చెప్పబడిన అభిప్రాయం దృష్ట్యా మేము ఆమె యొక్క వాదనలతో ఏకీభవించలేము. అందువలన, ప్రస్తుత కేసులు ఉన్నత న్యాయస్థానానికి త్రిప్పి పంపుట వలన , ప్రతివాదులు

అటువంటి విన్నపములు , చట్టరీత్యా , ఉన్నత న్యాయస్థానం ముందు చేయుటకు. స్వేచ్ఛ కలిగియున్నారు.

22. ఇంతకు ముందు జరిగిన చర్చ దృష్ట్యా అప్పీళ్ళు విజయం పొంది , తద్వారా అనుకూల తీర్పును పొందిరి. సవాలు చేయబడిన ఆర్డరు తొలగించబడినది. కేసు విశిష్టతలపై , చట్టప్రకారం, క్రొత్తగా వినుట కొరకు ఉన్నత న్యాయస్థానానికి పంపబడినవి , స్మృతి , విభాగం 100 , యొక్క ఆవశ్యకత దృష్ట్యా , అప్పీళ్ళు మరియు రివిజన్ పిటిషన్లను మొత్తం కలిపి పరిష్కరించాలని చెప్పవల్సిన అవసరం లేనే లేదు , ఎందుచేతనంటే ఈ నాలుగు కేసులు ఒకే ఆర్డర్ ద్వారా పరిష్కరించుట జరిగినది.

పైన చెప్పిన విధంగా , కేసు విశిష్టత ఆధారంగా, తాజాగా తిరిగి పరిష్కరించుటకు, హై కోర్టుకు పంపాలని, ఒక అభిప్రాయానికి వచ్చామే గాని , కేసు విశిష్టతలపై మేము ఎటువంటి అభిప్రాయము వ్యక్త పర్చలేదని పైన చెప్పిన విధంగా తెలియ చేస్తున్నాము. ఈ ఉత్తర్వులు గాని, ఈ ఆర్డర్ లో మేము చేసిన ఎటువంటి పరిశీలనల వలన గాని , ప్రభావితం కాకుండా , ఉన్నత న్యాయస్థానం ఈ ప్రకారంగా సెకండ్ అప్పీళ్ళు మరియు రివిజన్ పిటిషన్లు పరిష్కరించవలెను.

.....న్యాయమూర్తి

(అభేమనోహర్ సాప్రే)

.....న్యాయమూర్తి

(దినేష్ మహేశ్వరి)

న్యూ ఢిల్లీ,

మార్చి, 12, 2019.

గమనిక : స్థానిక భాషలో అనువదించబడిన తీర్పు , అతడు /ఆమె యొక్క స్థానిక భాషలో అర్థం చేసుకోవడానికి మాత్రమే పరిమితము . ఇది ఏ ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగించరాదు. అనువదించిన స్థానిక భాష తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు మూలము ఆంగ్లమున గల తీర్పు ప్రామాణికమైనది.